

# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

29 జులై 2025 పేజీలు : 08 మంగళవారం


విద్యార్థుల్లో ఉపాధి సామర్థ్యాలను పెంచేందుకే


## అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్స్



- ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర మంత్రి సమాధానం
- వృత్తి విద్యతో నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి అభివృద్ధికి దోహదం చేస్తుందని వెల్లడి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

విద్యార్థుల్లో ఉపాధి సామర్థ్యాలను పెంచేందుకు అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్స్‌ను తీసుకువచ్చినట్లు కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి తెలిపారు. సోమవారం లోక్‌సభలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నైపుణ్యాభివృద్ధి అంశంపై అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్‌లను అమలు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తుందా.. అని ఎంపీ ఆరా తీశారు. ఈ డిగ్రీలతో నైపుణ్యం ఉన్న వ్యక్తులను విదేశీ క్లయింట్ సైట్‌లలో నియమించాలని ప్రభుత్వం యోచిస్తోందనేది నిజమేనా.. అని ప్రశ్నించారు. విద్యా మంత్రిత్వ శాఖ, నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ మధ్య ఇబ్బందులు తలెత్తకుండా అప్రెంటిస్‌లు, యజమానులకు మధ్య సమన్వయం మెరుగుపరచడానికి సర్టిఫికేషన్, డేటా షేరింగ్, ఔట్రీచ్‌ల కోసం యూనిఫారం అప్రెంటిస్‌షిప్ పోర్టల్‌ను -మిగతా 2లో




## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం



- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- రూ.3 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి
- కోటితీర్థం ప్రసిద్ధ త్రికోటేశ్వర స్వామి శివాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి ఆనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో తొలిఅడుగు పూర్తి చేస్తుందని, ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్నామని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. తూర్పుకంభంఎపాడులో రూ.3 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలు మంత్రి హాజరయ్యారు. అంతకుముందు కోటితీర్థం ప్రసిద్ధ త్రికోటేశ్వరస్వామి శివాలయాన్ని దర్శించిన మంత్రి ఆనం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం తూర్పుకంభంపాడులో రూ.22.50 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, ప్రహరీ గోడ నిర్మాణాన్ని ప్రారంభించారు. రూ.50 లక్షలతో నీలకంఠేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కోటి 95 లక్షలతో సిమెంటు రోడ్లను మంత్రి ప్రారంభించారు. రూ.25 లక్షలతో జల్ జీవన్ మిషన్ పథకం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటి తలుపు తడుతున్నామని, తమ ప్రభుత్వం ఏం చేసిందో చెబుతున్నాం.. ఆ కుటుంబాలకు ఏం కావాలో తెలుసుకుంటున్నాం.. అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్య దక్షత, -మిగతా 2లో

నిత్యం ప్రజల సంక్షేమం కోసం పని చేసే వ్యక్తి

## ముఖ్యమంత్రి చంద్రబాబు



- ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమాన్ని వివరించేందుకే సుపరిపాలనలో తొలి అడుగు
- అల్లూరు మండలం ఇందూపూరు, పురిణిలో ఇంటింటి ప్రచారం
- హాజరైన ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర
- పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన నేతలు

8లో

నిత్యం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేసే వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం కావలి నియోజకవర్గంలోని అల్లూరు మండలం ఇందూపూరు, పురిణి గ్రామాల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగులో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు.

## పీ4ను మరింత ముందుకు తీసుకెళ్లాలి






జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

జిల్లాలో పి-4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అన్నిశాఖల అధికారులు తమవంతు కృషి చేయాలని కలెక్టర్ ఆనంద్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో పి-4లో భాగంగా బంగారు కుటుంబాలు, మార్గదర్శిల ఎంపికపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా సీఎం పి-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, జిల్లాస్థాయి అధికారులందరూ తమ శాఖల పరిధిలో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారు 10 వేలకు పైగా -మిగతా 2లో

మున్సిపల్ కార్మికులపై

## లాఠీ జులుం




సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు కార్మికులను బూతులు తిడుతూ.. లాఠీ తీసుకొని ఇష్టానుసారంగా కొడుతూ వీరంగం సృష్టించి భయభ్రాంతులకు గురి చేసి పరుగులు తీయించారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలి

## కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** వివిధ శాఖల మండల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో పిజిఆర్ఎస్ అర్జీలు, ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఉపాధిహామీ పనులు, పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు మొదల్కెన అంశాలపై సబ్ కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, తహశీల్దార్లు, ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర పథకాలను అర్హులకు అందజేయడానికి వీలుగా జాయింట్ ఎల్పీఎంలను త్వరగా సబ్ డివిజన్ చేయాలని ఆదేశించారు. అలాగే అవసరమైన చోట ఆధార్ డీ లింకింగ్ ను కూడా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మరణించిన వారి విషయంలో వారి వారసులకు ముటేషన్లు కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలకు నిర్దిష్ట గడువులోగా క్వాలిటీతో కూడిన పరిష్కరాలను చూపాలన్నారు. సిటిజన్ ఫీడ్‌బాక్‌ను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. జిల్లాలో గృహ నిర్మాణాలు, ఉపాధి హామీ పనుల పురోగతి మెరుగుపడాల్సి ఉందన్నారు. ముఖ్యంగా ఆప్షన్ 3కి సంబంధించిన సర్వేను మూడు రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణాలను క్వాలిటీతో పూర్తి చేస్తేనే బిల్లులు చెల్లిస్తామని సంబంధిత కాంట్రాక్టర్లకు తెలియజేయాలన్నారు.

హౌసింగ్‌లో ఉపాధి హామీని అనుసంధానిస్తూ.. 90 రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. ఎపివోలు ఉపాధి హామీ పనిదినాలను పెంచి కూలీలకు పనులు కల్పించాలన్నారు. జిల్లాలోని విద్యాశాఖాధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి బడిఈడు పిల్లలందరూ బడిలో చేరేలా, ఒకటో తరగతిలో రిజిస్ట్రేషన్లు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని సక్రమంగా అందించాలని, మంచి నీటి వసతి సౌకర్యాలను మెరుగుపరచాలన్నారు. మండల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ హుస్సేన్ సాహెబ్, జడ్పీ సీఈవో మోహన్‌రావు, హౌసింగ్, డ్వామా పీడీలు వేణుగోపాల్, గంగాభవాని, విద్యుత్ ఎస్ఈ విజయన్, డిఈఓ బాలాజీరావు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను బియాండ్ ఎస్ఎల్ఏ పోకుండా చూడాలి

### ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి : ఆయా శాఖాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదులు పరిష్కరించే విషయంలో కొన్ని శాఖలు వెనకంజలో ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి హుస్సేన్ సాహెబ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మోహన్‌రావు, డిఆర్‌డిఏ పిడి నాగ రాజకుమారి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొన్ని శాఖలు బియాండ్ ఎస్ఎల్ఏ పోకుండా ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. అంతేకాకుండా ప్రతి శాఖ కూడా ప్రజా ఫిర్యాదులకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులు విషయంలో ఆడిట్ నిర్వహించుకోవాలని సూచించారు. సోమవా రం నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 450 ఫిర్యాదులు అందాయని అందులో అధికంగా రెవెన్యూశాఖకు సంబంధించి-160,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్‌కు సంబంధించి -52 , మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-32, పంచాయతీరాజ్-36, స్కూల్ ఎడ్యుకేషన్-25, మరియు పోలీస్ శాఖకు సంబంధించి-43 మిగతావి ఉన్నాయన్నారు. వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖ అధికారులకు అందజేసి త్వరితగతిని పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కార విషయంలో అలసత్వం ఉండకూడదని తెలిపారు.

# ఇచ్చిన ప్రతి హామీ నెరువేరుస్తున్నాం.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాం

(మొదటి పేజీ తరువాయి)



అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఇచ్చిన హామీ మేరకు పింఛను 4 వేలు, 6 వేలు, 10 వేలు, 15 వేలుగా పెంచి పేదల కళ్ళల్లో ఆనందం నింపామన్నారు. ఉచితంగా దీపం గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, రికార్డు స్థాయిలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం నిధులను తల్లుల ఖాతాలకు జమ చేశామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ.20వేలు ఇవ్వనున్నామని, ప్రతి గడపకు కూడా వెళ్లి ఈ ఏడాదిలో తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారి ఆశీస్సులు తీసుకుంటామన్నారు.

**మెట్టప్రాంత యువత ఉజ్వల భవిష్యత్ కోసమే మెగా జాబ్‌మేళా :**

ఏన్డీయే కూటమి నాయకులంతా సమష్టిగా జాబ్‌మేళా విజయవంతం కోసం పనిచేస్తున్నామన్నారు. రాష్ట్ర స్కిల్‌డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ సహకారంతో ఆత్మకూరులో మెగా జాబ్‌మేళాకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ కూడా ఆత్మకూరులో ఇంత పెద్దఎత్తున జాబ్‌మేళా జరగలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సతీష్ రెడ్డి, మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జాబ్‌మేళాకు హాజరకానున్నారని, ఆత్మకూరులో ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్, ప్రైవేటు ఇంజనీరింగ్‌కళాశాలల్లో సాంకేతిక విద్యనభ్యసించి ఖాళీగా ఉన్న ప్రతిఒక్కరికీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే జాబ్‌మేళా ధ్యేయమన్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలు కూడా జాబ్‌మేళాలో పాల్గొంటున్నాయని, పెద్దసంఖ్యలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు కూడా కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటనకు వెళ్లారని, అందరిని కలుపుకుంటూ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నారన్నారు.

ఇచ్చిన ప్రతిమాటను నెరవేరుస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

# విద్యార్థుల్లో ఉపాధి సామర్థ్యాలను పెంచేందుకే అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్స్

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తుందా అని వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. విద్యార్థుల ఉపాధి సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి 2020-21 కేంద్ర బడ్జెట్‌లో అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ/డిప్లొమా ప్రోగ్రాం (ఏఈడీపీ) ప్రకటించబడిందన్నారు. ఏఐసీటీఈ కూడా తన పరిధిలోని సంస్థలకు దీన్ని గురించి తెలియజేసిందన్నారు. ఈ డిగ్రీపై మార్గదర్శకాలను రూపొందించడానికి విద్యా మంత్రిత్వ శాఖ జూన్ 6, 2023న ఒక కమిటీని ఏర్పాటు చేయగా.. కమిటీ తగిన మార్గదర్శకాలను రూపొందించినట్లు వివరించారు. ఏఈడీపీ మార్గదర్శకాలు డిగ్రీ/డిప్లొమా అప్రెంటిస్‌షిప్‌లను ప్రోత్సహించడానికి, నాణ్యమైన అప్రెంటిస్‌షిప్ శిక్షణను నిర్ధారించడానికి, పరిశ్రమ-సంస్థల సహకారాన్ని పెంపొందించడానికి, నియంత్రణ ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి ఉపయోగపడతాయన్నారు. ఏఈడీపీ మార్గదర్శకాలను విద్యా మంత్రిత్వ శాఖ నవంబర్ 4, 2024 ఆమోదించిందన్నారు. అయితే, ఉన్నత విద్యను పరిశ్రమల అవసరాలతో అనుసంధానించడంలో అప్రెంటిస్‌షిప్ గణనీయమైన పాత్ర వహిస్తున్న నేపథ్యంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యూజీసీ చట్టం ప్రకారం యూజీసీ పేర్కొన్న విధంగా అన్ని విభాగాలలో అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్‌ను అందించడానికి ఉన్నత విద్యా సంస్థలకు మార్గదర్శకాలు ప్రారంభించింది. నైపుణ్య-ఆధారిత విద్య కోసం యూజీసీ ప్రాధాన్యత ఇస్తుండగా, అప్రెంటిస్‌షిప్‌పై ఈ ప్రాధాన్యత సాధారణ విద్యార్థుల ఉపాధి సామర్థ్యాన్ని మెరుగుపరిచే దిశగా సాగుతున్నాయి. అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలోనే విద్యార్థుల ఉపాధి సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా పనిచేస్తోంది. అన్ని డిగ్రీల్లో ఫలితాల ఆధారిత అభ్యాసంపై దృష్టి పెట్టడం, కావలసిన నైపుణ్య స్థాయిలను సాధించడం, ఉన్నత విద్యా సంస్థలు, పరిశ్రమలు/స్థాపనల మధ్య క్రియాశీల సంబంధాన్ని ప్రోత్సహించడం, ఉన్నత విద్యా సంస్థలు లేదా బోర్డ్ ఆఫ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ (బోట్)/బోర్డ్ ఆఫ్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (బోర్) భాగస్వామ్యంతో ఏఈడీపీని సమర్థవంతంగా అమలు చేయడం ఇందులో ప్రధానాంశాలుగా ఉన్నాయన్నారు. దేశంలో 1961 అప్రెంటిస్ చట్టం కింద ఏర్పాటైన సెంట్రల్ అప్రెంటిస్‌షిప్ కౌన్సిల్ (సీఏసీ), జాతీయ అప్రెంటిస్‌షిప్ విధానాలను రూపొందించడంలో, పరిశ్రమ డిమాండ్లతో వృత్తి శిక్షణను సులభతరం చేయడంలో, ఆర్థిక వ్యవస్థలోని విభిన్న రంగాలలో అవకాశాలను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. 2025 మే 26న జరిగిన సీఏసీ యొక్క 38వ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు.. దేశ అప్రెంటిస్‌షిప్ పర్యావరణ వ్యవస్థను ఆధునీకరించడంలో ఒక ముఖ్యమైన ముందడుగని చెప్పారు. అప్రెంటిస్ శిక్షణ కాలంలో దేశంలోని లేదా విదేశాలలో క్లయింట్ స్థానాల్లో అప్రెంటిస్‌లను నియమించడానికి సంస్థలకు వీలు కల్పిస్తూ సిఫార్సు చేసిందన్నారు. సీఏసీ సిఫార్సును ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుందన్నారు. ఉన్నత విద్యాశాఖతో సంప్రదించి, ఇటీవలి ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు, డిప్లొమా హోల్డర్లు, శాండ్‌విచ్ ఇంజనీరింగ్ కోర్సులలో విద్యార్థులు, బీఏ, బీకాం, బీఎస్సీ వంటి సాధారణ గ్రాడ్యుయేట్ల కోసం అప్రెంటిస్‌షిప్ ప్రోగ్రామ్‌లను డీహెచ్‌ఈ కొనసాగించాలని నిర్ణయించారు. అన్ని ఇతర వర్గాల అప్రెంటిస్‌లకు అప్రెంటిస్‌షిప్ ప్రోగ్రామ్‌లకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ (ఎంఎస్‌డీఈ) బాధ్యత వహిస్తుందన్నారు. ఆప్షనల్ ట్రేడ్‌ల గురించి జూన్ 16, 2023న ఎంఎస్‌డీఈ ఒక స్పష్టతను కూడా జారీ చేసింది. ఎన్ఏపీఎస్, ఎన్ఏటీఎస్ రెండింటి యొక్క ఐటీ ప్లాట్‌ఫారమ్‌ల ప్రక్రియ భిన్నంగా ఉన్నట్లు కనుగొనబడిందని, కానీ వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచడానికి, సమస్యలను తగ్గించడానికి రెండు పోర్టల్‌లకు ఉమ్మడి యాక్సెస్ పాయింట్‌ను తీసుకొచ్చేందుకు చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు.

# పీ4ను మరింత ముందుకు తీసుకెళ్లాలి

(మొదటి పేజీ తరువాయి)

బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శిలు ముందుకొచ్చారన్నారు. ప్రభుత్వం పిలుపుమేరకు మానవతాహృదయంతో పేదలకు చేయూతనిచ్చేందుకు ముందుకొచ్చిన మార్గదర్శిల స్ఫూర్తిని పదిమందికి తెలిసేలా వారిని సత్కరించి గౌరవించాలని సూచించారు. పేదరికంలో ఉన్న బంగారు కుటుంబాలను గుర్తించడం, ఆర్థికంగా స్థిరపడిన మార్గదర్శిలను ఎంపిక చేసేందుకు గ్రామసభలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. అన్నిశాఖల అధికారులు బంగారు కుటుంబాలను ఎంపికచేసి మార్గదర్శిలు దత్తత తీసుకునేలా కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమ ఉద్దేశాన్ని కిందిస్థాయి సిబ్బంది ద్వారా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో సిపివో నరసింహారావు, జడ్పీ సీఈఓ మోహన్‌రాజు, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, డ్వామా పీడీ గంగాభవాని, ఉద్యానవన అధికారి సుబ్బారెడ్డి, డిఎంహెచ్‌వో సుజాత, ఐసిడిఎస్, మెప్మా పీడీలు హేనాసుజన్, లీలారాణి పాల్గొన్నారు.

- నిలిచిన కృష్ణాపురం వైద్యశాల నిర్మాణ పనులు
- ప్రైవేటు పాఠశాలలోనే వైద్య సేవలు
- శిలాఫలకం ప్రారంభోత్సవంతో సరి
- నిరాశలో పలు గ్రామాల ప్రజలు

# అమాత్యా..





## ఆసుపత్రి భవనం ఏదయ్యా!

మెట్ట ప్రాంత ప్రజలకు రెండవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆ వైద్యశాలకు సంబంధించిన భవనాన్ని ఏర్పాటు చేయకపోవడంతో వైద్య సేవలు అందించడం కష్టతరమైంది. ఈ నేపథ్యంలో ఆ వైద్యశాల ఓ ప్రైవేటు పాఠశాలలో కొనసాగుతూ ఉండడం విశేషం. భవనానికి నిధులు మంజూరు చేసి శిలాఫలకంతో ప్రారంభించినప్పటికీ నిర్మాణ పనులు నోచుకోక దిష్టిబొమ్మల దర్శనమిస్తోంది. దీంతో ఆ ప్రాంత ప్రజలు నిరాశతో ఉన్నారు. సాక్షాత్తు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి భవన నిర్మాణానికి సంబంధించి శిలాఫలకాన్ని ప్రారంభించినప్పటికీ నిర్మాణ పనులు జరగకపోవడంతో ఆ వైద్యశాల ఓ ప్రైవేటు పాఠశాలలో నడుపుతుండడం విడ్డూరంగా ఉంది. అదే మర్రిపాడు మండలంలోని కృష్ణాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.

*వివరాల్లోకి వెళితే..*



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :**

జిల్లాలోనే అతి పెద్ద మండలం మర్రిపాడు మండలం. ఈ మండలంలో 24 పంచాయతీలుగాను 45 పైగా గ్రామాలు ఉన్నాయి. ఈ తరుణంలో మెట్ట ప్రాంతమైన ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో కృష్ణాపురం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఆ వైద్యశాలకు సంబంధించి భవనం లేకపోవడంతో ఓ ప్రైవేటు పాఠశాలలో నడుపుతూ వస్తున్నారు. అందుకు సంబంధించి భవన నిర్మాణానికి 265 లక్షలు రూపాయలు వెచ్చించారు. ఆ భవన నిర్మాణానికి శిలాఫలకం ఏర్పాటు చేసి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదగా ప్రారంభించి పది నెలలు కావస్తోంది. అయితే నేటికీ ఆ నిర్మాణ పనులు ప్రారంభించిన దాఖలాలు లేవు.

దీంతో ఆ ప్రైవేట్ పాఠశాలల్లోని చిన్న గదుల్లోనే వైద్య సేవలు అందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలం మొత్తం మీద మండల కేంద్రమైన మర్రిపాడు లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నప్పటికీ దూర ప్రాంత ప్రజలు ఆరోగ్య కేంద్రానికి ఇబ్బందు లు ఎదుర్కొంటున్న తరుణంలో కృష్ణాపురంలో ఈ వైద్యశాలను ఏర్పాటు చేశారు. అయితే భవనం లేకపోవడంతో వైద్య సిబ్బందికి వైద్య సేవలు అందించడం కష్టతరం అవుతుంది. ఎందువలన భవన నిర్మాణ పనులు నిలిచాయో అర్థం కాక ప్రజలు వాపోతున్నారు. ఈ కృష్ణాపురంకు మండల పరిధి లోని సింగనపల్లి, నాగినేనిగుంట, చాబోలు, కంపసముద్రం, బూదవాడ, ఏపీలగుంట, బ్రాహ్మణపల్లి, పెగళ్లపాడు తదితర పంచాయతీల ప్రజలు రావాల్సిన పరిస్థితి. ఈ పంచాయతీల ప్రజలు తగు సీజనల్ వ్యాధులు వ్యాపించిన బద్వేలు ఉదయగిరి ప్రాంతాల కు తరలి వెళ్లాల్సిన పరిస్థితి. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని కృష్ణాపురం సెంటర్లో వైద్యశాలను ఏర్పాటు చేసినప్పటికీ భవన నిర్మాణ పనులు జరగకపోవడంతో అటు సిబ్బందితో పాటు వ్యాధిగ్రస్తులు కూడా అన అవస్థలు పడుతున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు పట్టించుకుని భవన నిర్మాణ పనులు జరిగేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.




# మున్సిపల్ కార్మికులపై లాఠీ జులుం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** అయ్యప్ప గుడి సెంటర్ వద్ద పోటీ కార్మికులను పెట్టి పనిచేస్తున్న తెలుగు దేశం నాయకుల వద్దకు వెళ్లి మా కడుపులు కొట్టదు.. అని, ఇలా చేయడం న్యాయమా.. అని ప్రశ్నిస్తున్న కార్మికులను పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేసిన వేదాయపాలెం స్టేషన్‌కు తరలించడం సరికాదని సిపిఎం, సిఐటియు నాయకులు అన్నారు. వారితో పాటు వెంట నడిచి స్టేషన్‌కు వెళ్లిన మిగతా కార్మికులను అన్యాయంగా అరెస్టు చేశారని, వారిని వెంటనే విడుదల చేయాలని పోలీసులను కోరారు. ఇంతలోనే పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్న వేదయపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు పోలీస్ స్టేషన్ ముందుకు వచ్చినవారిని బూతులు తిడుతూ.. లాఠీ తీసుకొని ఇష్టానుసారంగా కార్మికులను కొడుతూ వీరంగం సృష్టించి కార్మికులను భయభ్రాంతులకు గురి చేసి పరుగులు తీయించారు. సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్‌ను, రూరల్ సిఐటియు నాయకులను దౌర్జన్యంగా పోలీస్ స్టేషన్‌లోకి ఈడ్చుకుంటూ వెళ్లారన్నారు. ఈ దాడిలో అనేక మంది మహిళలకు పురుషులకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న మిగతా కార్మికులు యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో వేదయపాలెం పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని అక్రమంగా అరెస్టు చేసిన కార్మికులను వదిలి పెట్టాలని ఆందోళన చేశారు. యూనియన్ నాయకులతో చర్చలు జరిపి కార్మికులను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు, సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ.. మా కడుపులు కొట్టొద్దు, కాంట్రాక్టర్లకు మా పనులు అప్ప చెప్పొద్దు.. అని తమ గోడు వెళ్ళబోసుకుంటూ నిరవధిక సమ్మెలో ఉన్న కార్మికులపై పోలీసులు జులుం ప్రదర్శిం చడం అత్యంత హేయమైన చర్య అని తెలిపారు. వేదయపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు వ్యవహార శైలి అత్యంత దారుణంగా ఉందని తెలిపారు. మహిళా కార్మికులని కూడా చూడకుండా నోటికొచ్చినట్లు బూతులు తిట్టడం, లాఠీతో ఇష్టానుసారంగా కొట్టడం కార్మికులపై ఉన్న చులకనా భావమే కారణమన్నారు. కూటమి ప్రభుత్వం సమస్యను పరిష్కరించకపోగా అధికారులతో పోలీసులతో దౌర్జన్యాలు చేయిస్తుందన్నారు. తెలుగుదేశం చోటా నాయకులను రంగంలోకి దింపి దాడులు చేయిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ కార్మికులపై దాడులకు పాల్పడిన వేదాయపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, సూర్యనారాయణ, కట్టా సతీష్, నరసింహారెడ్డి, శివాజీ, శంషాద్, షబ్బీర్, నాగేశ్వరరావు, నజీర్, అత్తిమూరు శ్రీనివాసులు, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రస్తుత విధానంలోనే కార్మికుల విధులు

**సమ్మె సమయంలో ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి : కమిషనర్ వైఓ నందన్**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కార్మికులు పూర్తిస్థాయిలో ప్రస్తుత విధానంలోనే వారి విధులను కొనసాగిస్తారని, ఆప్కాస్ ద్వారానే క్రమం తప్పకుండా జీతాలను అందుకుంటూ ఉద్యోగ భద్రతకు పూర్తి భరోసా ఉంటుందని కమిషనర్ వై.ఓ నందన్ స్పష్టం చేశారు. గత 14 రోజులుగా మున్సిపల్ కార్మికులు సమ్మెలో ఉన్న సందర్భాన్ని పురస్కరించుకొని కార్పొరేషన్ కార్యాలయం కమిషనర్ చాంబర్లో విలేకరుల సమావేశాన్ని కమిషనర్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణ పురపాలక శాఖ మంత్రి పి నారాయణ ఆలోచనల మేరకు నెల్లూరు నగరంలో 100 శాతం పారిశుద్ధ్య పనులుతో, అత్యంత పరిశుభ్రమైన మోడల్ డివిజన్ నిర్వహణలో పైలెట్ ప్రాజెక్టు కొరకు కాంట్రాక్టు పద్ధతిలో ప్రయోగాత్మకంగా చేపట్టామని తెలిపారు. కాంట్రాక్ట్ విధానంలో ప్రస్తుత కార్మికులను చేర్చడం, వారి ప్రస్తుత విధి విధానాలను మార్చడం వంటివి జరగవని స్పష్టం చేశారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో జనాభా పెరుగుదల రేటు, పట్టణ అభివృద్ధి వంటి వివిధ కారణాలను దృష్టిలో ఉంచుకొని అదనపు కార్మికుల ద్వారా వివిధ రకాల సేవలను అందించేందుకు నూతన విధానం ద్వారా అమలు చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని కమిషనర్ తెలిపారు. కేవలం మున్సిపల్ శాఖలో మాత్రమే కాకుండా అన్ని శాఖలలో కాంట్రాక్టు విధానం ద్వారా అవసరమైన సేవలను అందించేందుకు అదనపు కార్మికుల నియామకం గురించి యోచిస్తున్నామని తెలిపారు. కావున నెల్లూరు నగర పాలక సంస్థ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య విభాగం, ఇతర విభాగాల కార్మికులందరూ ఈ విషయాలపై అవగాహన పెంచుకుని తమ విధులకు, జీతాలకు ఎలాంటి నష్టం వాటిల్లబోదని అర్థం చేసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. నెల్లూరు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె నేపథ్యంలో నగర ప్రజలందరూ సంయమనం పాటించి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.



## 31న జగన్మోహన్ రెడ్డి ప్రసన్న ఇంటికి రాక

**నెల్లూరు, మేజర్ న్యూస్ :** ఈ నెల 31 వ తేదీ వైయస్ జగన్మోహన్ రెడ్డి మాజీమంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నివాసానికి పరామర్శించేందుకు విచ్చేస్తున్న నేపథ్యంలో సోమవారం నెల్లూరు కొండాయపాలెం గేట్ సెంటర్ లో ప్రసన్నకుమార్ రెడ్డి నివాసంలో వైఎస్ఆర్సిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి ను నెల్లూరు సిటీ డిఎస్పి, రూరల్ డిఎస్పి, స్పెషల్ బ్రాంచ్ అధికారులు కలిసి పరిశీలించారు.

## నూతన సచివాలయ సిబ్బందితో కౌన్సిలర్ డాక్టర్ అందే ప్రత్యూష ముఖాముఖి

### -పేదలకు అన్నివేళలా అందుబాటులో ఉండాలి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్ న్యూస్:** బుచ్చి టౌన్ మూడో వార్డు ఇస్కపాళెం సచివాలయానికి నూతనంగా వచ్చిన సిబ్బంది టిడిపి మహిళా నాయకురాలు కౌన్సిలర్ డాక్టర్.అందే ప్రత్యూష ను మర్యాదపూర్వకంగా కలిసి ఆమేను శాలువతో సత్కరించారు.ఈ సందర్బంగా కౌన్సిలర్ సిబ్బంది కి పలు సూచనలు సలహాలు అందించారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉండాలని ఎటువంటి ఇబ్బంది పెట్టకుండా పనిచేస యాలని సూచించారు.సంక్షేమ సర్వేలలో జాప్యం తగదని అందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరారు.అంతేకాక పేదల పట్ల చులకన భావం లేకుండా వారికి అవగాహన కల్పించాలని మూడో వార్డు సర్వతోముఖాభివృద్ధికి దోహదపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ జగదీశ్, మహిళా పోలీస్ జ్యోతి వార్డు వెల్ఫేర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణను నిరంతరం పర్యవేక్షించండి

### కమిషనర్ వై.ఓ. నందన్




**నెల్లూరు, కార్పోరేషన్, మేజర్ న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో అన్ని డివిజన్లలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించి సిబ్బందికి అవసరమైన సూచనలు జారీ చేయాలని కమిషనర్ వై.ఓ. నందన్ అధికారులను ఆదేశించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం ద్వారా జరుగుతున్న మానిటరింగ్ వ్యవస్థను కమిషనర్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్తాపత్రికలలో వస్తున్న సమాచారం ఆధారంగా సంబంధిత ప్రాంతాలలో పారిశుధ్య పనులను మెరుగుపరచాలని సూచించారు. అన్ని ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు సీ.సీ. కెమెరాల ద్వారా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకునేలా సిబ్బందిని అప్రమత్తం చేయాలని సూచించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ హెల్ప్ లైన్ విభాగానికి వస్తున్న సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత విభాగం అధికారులను నిర్దేశించిన సమయంలోపు సంప్రదించి, సమస్యలు పరిష్కారం చేసే దిశగా సిబ్బంది కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. కనకాద్రి, శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పొదలకూరులో ట్రాఫిక్ సమస్య..

### కోళ్ళ వాహనాలే ట్రాఫిక్ కు అడ్డంకి...

### ట్రాఫిక్ పై పోలీసులు దృష్టి సారించాలంటున్న ప్రజలు..



**పొదలకూరు, మేజర్ న్యూస్:** పొదలకూరు పట్టణంలో ప్రతి నిత్యం ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. పొదలకూరు మెయిన్ రోడ్డు పై ప్రతిరోజు వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీనికి తోడు కోళ్ల లారీలు రోడ్డుపై అడ్డదిడ్డంగా నిలిపివేస్తుండడంతో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. కోళ్ల లారీలు ఇష్టానుసారం మెయిన్ రోడ్డుపై రోడ్డుకి ఇరువైపులా గంటల తరబడి నిలిపి ఉంచడంతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది. కోళ్ల దుకాణాలు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉండడంతో వాహనాలు దుకాణాల ముందు నిలిపి ఉంచడంతో ట్రాఫిక్ స్థంభించి పోతోంది. దీంతో ప్రధాన రహదారిపై ప్రయాణం చేసే వాహన చోదకులు ట్రాఫిక్ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి కోళ్ల లారీలు పగటి పూట కాకుండా రాత్రి వేళలో కోళ్ళను అన్లోడింగ్ చేసుకుంటే ప్రధాన రహదారి పై ట్రాఫిక్ సమస్యను నివారించవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. స్థానిక పోలీస్ అధికారులు శాంతి భద్రతల మీదే కాకుండా పట్టణంలోని ట్రాఫిక్ సమస్యపై కూడా దృష్టి సారించి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేలా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## బ్రిడ్జీలు నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం

**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్) :** నెల్లూరు రూరల్ మండలం లోని పొట్టే పాలెం, ములుమూడి గ్రామాలలో బ్రిడ్జీలు నిర్మించాలని కోరుతూ సిపిఎం నెల్లూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించడం జరిగినది. అనంతరం సిపిఎం జిల్లా సెక్రెటేరియట్ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధనలు మాట్లాడుతూ..... గత మూడు రోజుల నుంచి పొట్టే పాలెం కలుజువద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని. ఈ కలుజు పై ప్రతి రోజు ఐదు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రజలు 12000 వాహనాలలో షుమారు 50,000 మంది ప్రయాణిస్తున్నారని నెల్లూరు చెరువులో నుంచి కలుజుపై ఉధృతంగా ప్రవహించే నీటి ప్రవాహం వల్ల అనేక మంది వాహనాలు కొట్టుకుపోవడం గాయాలయ్యి హాస్పిటల్ పాలవుతున్నారని సెల్ ఫోన్లు పడిపోయి నీటి పాలవుతున్నాయి అన్నారు. కాబట్టి రాబోయే ది



వర్షాకాలం కనుక పో ట్టే పాలెం ములుమూడి కలు జు పై బ్రిడ్జిలను నిర్మించి ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా చేయవలసినదిగా సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ నాయకులు శ్రీపతి వెంకయ్య శ్రీపతి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం సారథ్యంలో కొనసాగుతున్న అభివృద్ధిపనుల పరంపర

**చేజర్ల, మేజర్ న్యూస్ :** తూర్పుకంభంపాడులో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేసిన మంత్రి ఆనం ర్యాలీగా ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకుసాగిన మంత్రి భారీ గజమాలతో సత్కరించి పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికిన స్థానిక నాయకులు, ప్రజలు కోటితీర్థం ప్రసిద్ధ త్రికోటేశ్వరస్వామి శివాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి ఆనం తూర్పుకంభంపాడులో రూ.22.50లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, ప్రహరీగోడ నిర్మాణాన్ని ప్రారంభించిన మంత్రి రూ.50లక్షలతో నీలకంఠేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కోటి తొంభై ఐదు లక్షలతో నిర్మించిన సిమెంటురోడ్లను ప్రారంభించిన మంత్రి ఆనం 25.70 లక్షలు వెచ్చించి చేపట్టబోయే మంచినీటి పథకానికి శంకుస్థాపన చేసిన మంత్రి ఆనం..



## రిజిస్ట్రేషన్ శాఖలో స్టాంపులు కొరత.

### డిఐజికి విన్నవించిన డాక్యుమెంట్ రైటర్ల సంఘం.

**ముత్తుకూరు,( మేజర్ న్యూస్)** స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో పది రూపాయల నుంచి 50 రూపాయల వరకు స్టాంపులు కొరత ఉందని సమస్యలు పరిష్కరించాలని ఆ శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ముని శంకరయ్య కు స్థానిక డాక్యుమెంట్ రైటర్ల సంఘం విజ్ఞప్తి చేసింది. సోమవారం ఆయన ముత్తుకూరు సబ్ రిజిస్టర్ కార్యాలయానికి విచ్చేశారు. ఉన్నతాధికారులు సిబ్బంది ఆహ్వానించారు. అనంతరం రిజిస్ట్రేషన్ కార్యకలాపాలపై అధికారులతో మాట్లాడారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని తెలియజేశారు. తదుపరి డాక్యుమెంట్ రైటర్లతో చర్చించారు. స్టాంపులు సమస్య పరిష్కారంచూ పెట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని ఇచ్చారు. ఇది ఇలా ఉండగా సమావేశాన్ని కవరేజ్ చేసేందుకు వెళ్లిన మీడియా పట్ల అధికారులు దురుసుగా ప్రవర్తించినారు. ఫోటోలు తీయకూడదు అంటూ సూచించారు. ఈ సంఘటనపై పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

## రోడ్డు ఆక్రమణలను గుర్తించి తొలగించండి

### - కమిషనర్ వై.ఓ నందన్

**నెల్లూరు, కార్పోరేషన్,మేజర్ న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లను ఆక్రమిస్తూ నిర్మిస్తున్న కట్టడాలను అన్ని డివిజన్లలో గుర్తించి, సంబంధిత నోటీసులను జారీ చేసి వాటిని తొలగించాలని కమిషనర్ వై.ఓ నందన్ టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ స్థానిక వనం తోపు, శోధన్ నగర్ పరిసర ప్రాంతాలలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రోడ్లను ఆక్రమిస్తూ చేపట్టిన నిర్మాణాలను కమిషనర్ గమనించి, సంబంధిత వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నోటీసులు జారీ చేసి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం స్థానిక కుక్కల గుంటలోని నగరపాలక సంస్థ వెహికల్ షెడ్డును



కమిషనర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ యస్.ఈ. రామ్మోహన్ రావు , టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ. రహంతు జానీ,శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గత చరిత్ర స్మృతులే హరిహర వీరమల్లు

## సినిమాను తిలకించిన ఎమ్మెల్యే కాకర్ల





**వింజమూరు మేజర్ న్యూస్ :** గత చరిత్ర స్మృతులే హరిహర వీరమల్లు సినిమా, కథా సారాంశమని, కోహినూరు వజ్రం, గురించి, ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అద్భుతంగా నటించారని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. సోమవారం వింజమూరులోని శిరీష థియేటర్లో, జనసేన నియోజకవర్గం కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆడపడుచుల కోసం ఉచిత షో ను ప్రదర్శించారు. ఈ షో కు నియోజకవర్గంలోని ఆడపడుచులు పెద్ద ఎత్తున వచ్చి సినిమాను తిలకించారు. ఈ షోను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రారంభించి, అక్క చెల్లెమ్మలు ఆడపడుచులు, జనసేన నాయకులతో కలసి, సినిమాను తిలకించారు. సినిమా డైరెక్టర్ అద్భుతంగా గత చరిత్రను తెలియజేస్తూ, కోహినూరు వజ్రం గురించి, తెలియజేస్తూ సినిమాను తీయడం జరిగిందన్నారు. మొదటి భాగం అద్భుతంగా ఉందని తెలిపారు. ఫ్యామిలీతో వెళ్లి చూడదగిన చిత్రంగా అభివర్ణించారు. ఈ సినిమాను నిర్మించిన నిర్మాత డైరెక్టర్ సినిమా బృందానికి మరియు అభిమానులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం జనసేన ఆధ్వర్యంలో సినిమా థియేటర్లో పనిచేసే వర్కర్లకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, జనసేన అధ్యక్షులు, బండారు సత్యనారాయణ, సురేందర్ రెడ్డి, శ్రీనివాసులు, రసూల్, సురేంద్ర, రవి, కమతం శ్రీనివాసులు, అల్లూరి రవీంద్ర,రాము, గవ్వల వెంకీ, షేక్ ఇమ్రాన్, మహేష్, కిరణ్, బి రవి,బిజెపి మండల అధ్యక్షులు దేగ మధు యాదవ్, అభిమానులు మహిళలు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే కాకర్లపై అసత్య ప్రచారాలు మానుకోవాలి



## జలదంకి మండల టిడిపి నేతలు హెచ్చరిక

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో సోమవారం జలదంకి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పులిగొండ మధుమోహన్ రెడ్డి జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు జయ చంద్రారెడ్డి టిడిపి ఉదయగిరి నియోజకవర్గం రైతు సంఘ అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కరియావుల అప్పలనాయుడు హెచ్చరికలు జారీ చేశారు. సోమవారం కావలి పట్టణ రైల్వే రోడ్లో ఉన్న జర్నలిస్ట్ కార్యాలయంలో బత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గట్టుపల్లి రెవెన్యూ పరిధిలో 98 ఎకరాల మామిడి తోటను సదాశివరావు తలసీల తలసిల నరసింహారావు అనే వ్యక్తులు కొన్నారని, అయితే దాంట్లో 88 ఎకరాలు సదాశివరావు అనే వ్యక్తి వ్యక్తిది కాగా 8 ఎకరాల 96 సెంట్లు తలసిల నరసింహారావు పేరుమీద ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి అని తెలిపారు. 30 ఎకరాలు తలశిల నరసింహారావుకు అగ్రిమెంట్ చేసి ఉంది అంటూ వారి ఇద్దరి మధ్య భూ వివాదం ఉందని ఆ ఇరువురు ఒక యూట్యూబ్ ఛానల్ కు ఇంటర్వ్యూలో ఇచ్చినట్లు తెలిసిందన్నారు. అయితే ఆ తోటలో కాపును ఎమ్మెల్యే కాకర్లకోయించారని ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. ఎమ్మెల్యే కాకర్ల ఉన్నత విద్యను అభ్యసించి ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేదలకు సహాయం చేశారని తెలిపారు. అటువంటి వ్యక్తి మామిడి తోటలో పండ్లు పోయించాల్సిన పరిస్థితి కాదని స్థాయిని మరిచి మాట్లాడితే ఒప్పుకునేది లేదని తెలిపారు. తోట భూ వివాదం ఉంటే అది వారు వారు తెలుసుకోవాలి కానీ మధ్యలో ఎమ్మెల్యే పై ఆరోపణ చేయడం మంచిది కాదని ఇలాంటి ఆరోపణ చేస్తే పరిణామాలు ఉంటాయని హెచ్చరికలు జారీ చేశారు. సదాశివరావు వెనుక కొందరు వైసిపి నేతలు ఉండి మాట్లాడితే మాట్లాడిస్తున్నారని వారికి కూడా తగిన బుద్ధి చెప్పి చెప్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు మొనగాల వెంకటేశ్వర్రెడ్డి, పొన్నం రవి, జాజుల శివరామయ్య, కంచర్ల వినోద్ నాయుడు, బడే వెంకటేష్ రెడ్డి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు అన్నదానం చేసిన ఎన్నారైలు మహేంద్ర : శ్రీదేవి దంపతులు

**కావలి మేజర్ న్యూస్ :**కావలి పట్టణ పరిసర ప్రాంతమైన వినాయక గిరిజన కాలనీలో సోమవారం ఉచిత రీత్యా ఇతర దేశాల్లో నివసిస్తున్న మహేంద్ర - శ్రీదేవి దంపతు చంద్రశేఖర్ 17వ వర్ధంతి సందర్భంగా సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సురేంద్ర మాట్లాడుతూ, సంయుక్త సేవా సంస్థ పై అభిమానంతో అనేక సేవా కార్యక్రమాలు ఈ దంపతులు చేస్తున్నారని, అందులో భాగంగానే ఈ పేద గిరిజనులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే గోలే చంద్రశేఖర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై మహేంద్ర- శ్రీదేవి బంధువులు పాల్గొన్నారు.



## గిరి'జనం'తో మమేకమైన మంత్రి ఆనం


చేజర్ల,మేజర్ న్యూస్ : తూర్పుకంభంపాడులో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటా ప్రచారానికి విశేష స్పందన గిరిజన కాలనీలో గిరిజనులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకున్న మంత్రి చిన్నారులతో ప్రత్యేకంగా ముచ్చటించిన మంత్రి ఆనం గిరిజనులు తెలిపిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించిన మంత్రి ఆనం మంత్రి స్వయంగా తమ కాలనీకి వచ్చి తమ యోగ క్షేమాలు తెలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన గిరిజనులు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరి నాయుడు,సోమశిల ప్రాజెక్టు డైరెక్టర్ వేలూరు కేశవ చౌదరి,మండల టిడిపి సిరాజుద్దీన్,గ్రామ నాయకులు కొమ్మి రమేష్ నాయుడు, అన్నలూరు శ్రీనివాసులు నాయుడు, ప్రజా ప్రతినిధులు,నియోజకవర్గస్థాయి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.



## హెలిప్యాడ్ ప్రాంతాన్ని.. మరోసారి పరిశీలించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

**నెల్లూరు, మేజర్ న్యూస్ :** నెల్లూరు చెముడు గుంట సెంట్రల్ జైలు వద్ద వైఎస్ఆర్సిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి నెల్లూరు సిటీ డిఎస్పి, రూరల్ డిఎస్పి, స్పెషల్ బ్రాంచ్ అధికారులతో కలిసి సోమవారం హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు.

## శ్రీ గురప్ప స్వామికి శ్రావణ సోమవార ప్రత్యేక పూజలు



**వింజమూరు మేజర్ న్యూస్ :** వింజమూరు నడుమూరు నందు వేంచేసియున్న శ్రీ గురప్ప స్వామి అంకాలమ్మ నాగవరపమ్మ అమ్మవారికి శ్రావణ మాస సోమవారాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు జి గురవారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి అమ్మవార్లకు ఉదయాన్నే ప్రత్యేక అభిషేకములు జరిపించారు పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని అమ్మవార్లను సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించి కాయ కర్పూరం చెల్లించి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు. కార్యక్రమాలను గురువారెడ్డి పర్యవేక్షించారు.

## ఉచిత హోమియో వైద్య శిబిరం




**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్ :** లేగుంటపాడు లోని హరిజనవాడలోని కమ్యునిటి హాలు దగ్గర ఉచిత హోమియోవైద్య శిబిరాన్ని ఇనమడుగు ప్రభుత్వ హోమియో వైద్యులు డా కరుణాకర్ నిర్వహించినారు ఈ వైద్యశిబిరములో 80 మంది రోగులకు బిపి షుగర్ పరిక్షలు చేసి వారి ఆరోగ్యసమస్యలు కనుక్కోని వారిని పరీక్షించి ఉచితముగా హోమియో మందులను ఇచ్చినారు అంతె కాకుండా సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు బిపి షుగర్ రోగులు తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు ఈ శిబిరములో ఏక్కువుగా గ్యాస్ ట్రబుల్ ఆస్మా దగ్గు కీళ్లనోప్పులు బిపి షుగర్, చర్మరోగాలు కలిగిన వచ్చినారు అంతె కాకుండా ఈ రోజు కాలేయదినోత్సవాన్ని పురష్కరిం చుకోని కాలేయ వ్యాధులు మరి ముఖ్యముగా హెపటైటిస్ వ్యాధి గురించి వివరిస్తూ టీకా ప్రాముఖ్యత గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు ఇంకా పిల్లలు పెద్దలు అందరు మొబైలుకు అడిక్ట్ అవుతు ఇంట్లో కుటుంబసభ్యులు కనీసము పది నిముషాలు కూడ మాట్లడుకునె పరిస్థితి లెదు దీని వల్లన ప్రేమానురాగాలకు దూరమౌవ్వడమె కాదు చాలరకాల రోగాలు వస్తున్నాయన్నారు కనుక దీనిపట్ల అందరు జాగ్రత్త వహించకపోతె మొబైలు అడిక్షన్ సింగ్రోము బారిన పడాల్సివస్తాదన్నారు కడుపునిండా ఆహారము ,కంటినిండా నిద్ర ,శారీరక శ్రమ ఈ మూడు అలవాట్లు ఉన్నవారికి ఏ. రోగాలు రావు అని అందరిని చైతన్యపరిచారు డా కరుణాకర్ గారు ఈ కాంపులో రామక్రిష్ణ ఆష ఉద్యోగులు పాల్గోన్నారు

# మెగా జాబ్‌మేళాను సమిష్టిగా విజయవంతం చేయాలి

- సద్వినియోగం చేసుకుంటేనే సార్ధకత
- 70 కంపెనీల్లో వేలాది మందికి ఉద్యోగావకాశాలు
- ఏర్పాట్లు పటిష్టంగా జరగాలి మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఆగస్టు 1, 2 తేదీల్లో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాను అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకుల సమిష్టి కృషితో విజయవంతంగా నిర్వహించాలని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది, అసౌకర్యం లేకుండా చూడాలని, ప్రత్యేకశ్రద్ధతో పెద్దఎత్తున మెగా జాబ్‌మేళా సాధించామని, వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తేనే కార్యక్రమానికి, ప్రయత్నానికి సార్థకత ఉంటుందని రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జాబ్‌మేళా నిర్వహించనున్న ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజిలో కౌంటర్లు, స్టాల్స్, భోజన వసతులు, రిజిస్ట్రేషన్లు, ఇంట ర్వ్యూలు నిర్వహించే స్టాల్స్, ప్రారంభ సభా వేదిక, రవాణా, వాహనాల పార్కింగ్ తదితరాల ఏర్పాట్లును ఆయన నిశితంగా పరిశీలించి అధికారులతో చర్చించా రు. అనంతరం జాబ్‌మేళా పోస్టర్లను, కరపత్రాల ను మంత్రి ఆనం విడుదల చేశారు. నుడా చైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కూడా ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆనం రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో వేలాదిమంది నిరు ద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాల న్న లక్ష్యంగా పెద్దఎత్తున ఏర్పాటు చేయతల పెట్టామని, 70 కంపెనీల వారు పాల్గొంటారని పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని యువతతోపాటు జిల్లావ్యాప్తంగా, బద్వేలు ప్రాంత నిరుద్యోగులు కూడా పాల్గొనే వెసులుబాటు కల్పించామన్నారు. జాబ్‌మేళా నిర్వహించి వేలాది మందికి మంచి కంపెనీల్లో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న సంకల్పంతో అనేక కంపెనీల ప్రతినిధులతో, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులతో చర్చించి ఆగస్టు 1,2తేదీల్లో ఆత్మకూరులో జాబ్‌మేళా నిర్వహించేలా రంగం సిద్ధం చేశామన్నారు. ఈ జాబ్‌మేళాను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి వేలాది మంది నిరుద్యోగు లకు ఉద్యోగావకా శాలు లభింపజే యాలన్న తలంపుతో ఉండగా నెల్లూరు- ముంబా యి జాతీయ రహదా రిపై ఆత్మకూరు మున్సి పల్ పరిధిలోని ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజిలో నిర్వహిం చేలా నిర్ణయించామన్నారు.



అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వాలెంటీర్లు అత్యంత పకడ్బందీగా ఈ జాబ్‌మేళా నిర్వహించాలని ఆయన సూచిం చారు. హాజరయ్యే అధికారులు, వాలెంటీర్లు, నాయకులు, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండేలా, లక్ష్యంమేరకు నిర్వ హించాలని, శాఖలవారీగా కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని, ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహిం చాలని ఆనం సూచించారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, డిఆర్‌డివో మాజీ చైర్మెన్, రాష్ట్రప్రభుత్వ సలహాదారు డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి సహకారంతో జాబ్‌మేళాను అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ మెగా జాబ్‌మేళాను నిర్వ హించనునామని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. కోఆర్డినేటర్‌గా స్తానిక ఆర్డీవో పావని వ్యవహరిస్తారని, మున్సి పల్ కమీషనర్ సి.గంగా ప్రసాద్, స్కిల్‌డెవలప్ మెంట్ అధికారి ఖయ్యూం, అన్ని శాఖల అధికారులు తమవంతుగా కార్యక్రమ నిర్వహణకు ప్రతేకశ్రద్ధతో కృషిచేయాలని మంత్రి ఆనం సూచించారు.

ఈ కార్యక్రమంలో తెలుగు దేశం సీనియర్ నాయకుడు తాళ్ళూరు గిరినాయు డు, ఆర్డీవో భూమిరెడ్డి పావని, తహశిల్దారు పి.పద్మ జాకుమారి, సంగం తహశిల్దారు బి.సోమ్లానాయక్, ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట ఎండివోలు రఫీఖాన్, పి.ఐజాక్‌ప్రవీణ్, ప్రసన్న కుమారి, ఏఎస్‌పేట ఎంయివో జ్యోతి, మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు, స్తానిక డిఎస్‌పి కె.వేణుగోపాల్, ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య,రాష్ట్ర తెలుగు మహిళ నాయకురాలు పులిమి శైలజా రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు కేతా విజయ భాస్కరరెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, పొడమేకల పెంచలయ్య యాదవ్, మహబూబ్‌బాషా, దగ్గుమాటి శివకోటారెడ్డి, కొప్పోలు రమాదేవి, అనంతసాగరం మండల టిడిపి అధ్యక్షుడు మెట్టుకూరు కృష్ణారెడ్డి, నాయకులు ఇందూరు వెంకటరమణారెడ్డి, పులిమి సుధాకర్‌రెడ్డి, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, మద్దినేని నారాయణ, దాసరి మధుసూధనరావు, బిజెపి నాయకులు కుడుముల సుధాక ర్‌రెడ్డి, కరటం పాటి సుధాకర్, పలువురు టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## వైఎస్ జగన్ పర్యటనలో కఠినమైన, సాధ్యం కాని అధికారుల ఆంక్షలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నెల్లూరు పర్యటన భాగంగా 27 వ తేదీన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనకు సంబంధించి మూడు వాహనాలను మాత్రమే అనుమతించబడతాయని పోలీసులు నోటీసులుజారీ చేశారు. అలాగే హెలిప్యాడ్ వద్దకు కాని జైలు వద్దకు కాని కేవలం 10 మందికి మాత్రమే అనుమతిస్తామని, నలపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటి వద్దకైతే ఒక్కరిని కూడా అనుమతించేది లేదని నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులు తీసుకునేందుకు వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి నిరాకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుకు ప్రత్యామ్నాయంగా సోమవారం అధికారులు మరో నోటీసు జారీ చేసి జగన్మోహన్ రెడ్డి పర్యటనలో మూడు వాహనాలకు బదులుగా 15 వాహనాలకు అనుమతిస్తామని చెప్పారు.అలాగే హెలిప్యాడ్ వద్దకు కాని జైలు వద్దకు కాని కేవలం పది మందికి మాత్రమే అనుమతిస్తామని పేర్కొనడం జరిగిందన్నారు. నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటి వద్దకైతే ఎవరికీ అనుమతి ఉండదని తెలపడం జరిగిందన్నారు. నెల్లూరులో జగన్మోహన్ రెడ్డి పర్యటనకు అనుమతులు ఇచ్చిన అధికారులు. అడుగడుగునా పెడుతున్న ఆంక్షలు చూస్తుంటే తెలుగుదేశం పార్టీ దుర్మార్గ వైఖరి అర్థమవుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేకే వారి పర్యటనలో అడుగున ఆంక్షలు విధించి ప్రజాభిమానాన్ని కట్టడి చేయాలన్న టిడిపి నేతల కుటిల పన్నాగాలు మరోసారి వ్యక్తమయ్యాయన్నారు.



## ఆసుపత్రి గోడ వద్ద రోడ్డు నిర్మించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల ప్రహరీగోడ ఉత్తరవైపున మున్సిపల్ మాస్టర్‌ప్లాన్‌లో సూచించిన ప్రకారం రోడ్డు నిర్మించాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్‌కు ఒక వినతిపత్రం అందజేశారు. 100 అడుగుల రోడ్డు పునరుద్ధరిస్తే వెంకట్రావుపల్లి, నరసాపురం, శాంతినగరం ప్రజల రాకపోకలకు అనువుగా ఉంటుందని, వారంతా హాస్పిటల్‌కు వచ్చేందుకు కూడా సౌకర్యంగా ఉంటుందన్నారు. ప్రజావసరాలను గుర్తించి వెంకట్రావుపల్లి బైపాస్‌రోడ్డుకు అనుసంధానంగా రోడ్డు నిర్మించాలని వారు కోరారు. సిసిరోడ్డు నిర్మించాలని, ఈలోగా మెటల్‌రోడ్డయినా ఏర్పాటు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, పలువురు సిపిఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కార్మికులపై లాఠీచార్జికి నిరసనగా

## ఆత్మకూరులో ర్యాలీ




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో న్యాయపరమైన హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న నాయకులు, కార్మికులపై పోలీసులు లాఠీచార్జి చేసి అరెస్ట్‌చేయడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం సాయంత్రం ఆత్మకూరులో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి సంఘటనను ఖండించారు. నెల్లూరు నగరంలో కొన్ని డివిజన్లలో పారిశుధ్యపనులను ప్రవేటు కాంట్రాక్టర్లకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శాంతియుతంగా సమ్మె చేస్తున్నారని, సోమవారం వేదాయపాళెం సెంటర్‌లో సిఐ, మరికొందరు పోలీసులు లాఠీచార్జిచేసి అరెస్ట్లు చేశారన్నారు. మహిళాకార్మికులపై కూడా మగపోలీసులు విచక్షణారహితంగా లాఠీచార్జి చేశారని నాయకులు పేర్కొన్నారు. లాఠీచార్జి చేసిన సిఐ, పోలీసులపై తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపాలిటీల ప్రవేటీకరణను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఇదే వైఖరి అవలంబిస్తే ఉద్యమం ఉధృతంగా నిర్వమిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు జి.వి.శివ ప్రసాద్, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆత్మకూరు నాగయ్య, కొండమూరు హజరత్తయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, మున్సిపల్ యూనియన్ నాయకులు జి.నాగేంద్ర, యు.గురవయ్య, దేవరపాటి చిన్నబాబు, నాయకుడు మహేష్, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

### వడ్డెర వృత్తిదారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని ఏనుగు సుందర రామిరెడ్డి ఆడిటోరియం హాల్లో వడ్డెర వృత్తిదారుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా చల్లా వెంకటయ్య గుంజి దయాకర్ కోశాధికారిగా చంద్రగిరి శివ నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు జెరిపిటి మోహన్ సహాయ కార్యదర్శిగా తన్నీరు శ్రీరాములు దేరంగుల పద్మనాభ రాజు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా కోటకొండ వెంకటేష్ బత్తుల రత్నయ్య మల్లీ నాగార్జున్ తమ్మిశెట్టి నాగ గండికోట శంకర్ విరగదండ్ల రమణ బత్తుల గంగయ్య ఎన్నికయ్యారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 43 అర్జీలు

## కమిషనర్ వై.ఓ నందన్



నెల్లూరు, కార్పొరేషన్, మేజర్ న్యూస్ : నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పనులకు నగర ప్రజలంతా సహకరించి వ్యర్థాలను వీధుల్లో వేయకుండా, నిర్దేశించిన డస్ట్ బిన్లలో మాత్రమే వేసి స్వచ్ఛ నెల్లూరు సాకారానికి సహకరించాలని కమిషనర్ వై.ఓ నందన్ విజ్ఞప్తి చేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికను కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మె నేపథ్యంలో ప్రజలందరూ గృహ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేయకుండా, వీధుల్లో ఏర్పాటు చేసిన డస్ట్ బిన్స్ లో మాత్రమే వేయాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విభాగాల వారీగా అకౌంట్ సెక్షన్ 2, ఆప్కాస్ 2, ఇంజనీరింగ్ 9, టిడ్కో హౌసింగ్ 15, రెవెన్యూ 2, టౌన్ ప్లానింగ్ 5, పబ్లిక్ హెల్త్ 4, హెచ్ సెక్షన్ – 3, పెన్షన్ – 1, మొత్తం 43 అర్జీలను కమిషనర్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు. నిర్దేశించిన సమయంలోపు సమస్యలన్నిటిని పరిష్కరించాలని విభాగాల ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కనకాద్రి, సెక్రటరీ శ్రీలక్ష్మి, సిటీ ప్లానర్ హిమబిందు, మేనేజర్ రాజేశ్వరి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తొలగించిన నిమ్మ చెట్లను పరిశీలించిన సిపిఎం బృందం






సైదాపురం మండలం మేజర్ న్యూస్ : సైదాపురం మండలం మొలకల పూండ్ల రెవెన్యూ పరిధిలోని కమ్మవారిపల్లి గ్రామంలో గద్దల తిప్ప పై భాగాన గత మూడు రోజుల క్రితం అధికారులు నిమ్మ చెట్లు తొలగించిన విషయం తెలిసిందే సోమవారం సిపిఎం నాయకులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు అల్లాడి గోపాల్, పరిశీలించారు, సర్వే నెంబర్ 793లో ప్రభుత్వ భూమి సాగు చేసుకుంటున్నా దళిత గిరిజనులను కలిసి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా అల్లాడి గోపాల్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు చేసినా పల్లెటి వెంకటేశ్వర్లు నాయుడు అనే వ్యక్తి అధికారులపై ఒత్తిడి చేయించి గిరిజనులను దళితులను భయభ్రాంతులను గురిచేస్తూ అదే సర్వే నంబర్లు సాగు చేసుకుంటున్నా వడ్డెర కులానికి చెందిన తురక మస్తాన్ తో పాటుగా మరో నలుగురు రైతులు పొలాల్లో 670 నిమ్మ చెట్లను తొలగించారు ఇదే క్రమంలో దళిత గిరిజనుల భూములను కూడా తొలగించేందుకు జెసిబి లను పొలాల వద్దకు తీసుకు రాగా దళిత గిరిజనులంద రూ ,ఏకమై అధికారులపై తిరుగుబాటు చేయడంతో తాత్కాలికంగా ఉపశమనం కల్పించారు. దళిత గిరిజనుల సాగు చేస్తున్న నిమ్మ చెట్లను తొలగించేందుకు అధికారులు విరమించుకోవాలి లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.శ్రీనివాసులు, రైతులు వెంకటయ్య, బాలు ,రమణమ్మ, కృష్ణమ్మ, శివయ్య, శ్రీనివాసులు, మస్తానయ్య, పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రజల సమస్యలు పరిష్కారణ



సైదాపురం, మేజర్ న్యూస్ : సైదాపురం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నందు సోమవారం ప్రజలు తమ సమస్యలపై డిప్యూటీ తాసిల్దార్ పి.ఆశాజ్యోతి కి ఫిర్యాదు చేశారు. స్పందించిన డిప్యూటీ తాసిల్దార్ పి.ఆశాజ్యోతి ఫిర్యాదులను పరిశీలించి బాధితుల సమస్యను పరిష్కరించడానికి చర్యలు త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని ఫిర్యాదు దారులకు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ పి.ఆశాజ్యోతి. మండల పరిషత్ సిబ్బంది మరియు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవార్ల నిత్య అన్నదానమునకు లక్ష రూపాయలు విరాళం అందజేత



బుచ్చిరెడ్డి పాలెం, మేజర్ న్యూస్: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వెలసియున్న ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానానికి విచ్చేసిన చెన్నై నగరం ముగలివాకం వాస్తవ్యులు కే. మల్లికార్జున ధర్మపత్నిప్రభావతి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు శ్రీవార్ల నిత్య అన్నదానం నకు రూ 10,00,000/- లు చెక్కు రూపేణ విరాళంగా దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా దాతలకు శ్రీవార్ల దర్శనం కల్పించి ప్రత్యేకంగా పూజలు జరిపించారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల శేష వస్త్రం, కుంకుమ, తీర్థ ప్రసాదములు దాతలకు అందజేశారు.

# అదాలత్ కార్యాలయంలో ప్రధాన గుమస్తా పోస్టుకు దరఖాస్తులు పంపండి

## జిల్లా జడ్జి జి శ్రీనివాస్



నెల్లూరు (లీగల్) మేజర్ న్యూస్ : రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న శాశ్వత లోక అదాలత్ కార్యాలయంలో ప్రధాన గుమస్తా పోస్టుకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జిల్లా జడ్జి జి శ్రీనివాస్ సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. మంజూరైన ఒక్క ప్రధాన గుమస్తా పోస్టును కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమిస్తారని అని ఆ ప్రకటనలో తెలిపారు. వీరికి నెలకు గౌరవ వేతనం 44,570 రూపాయలు గా నిర్ణయించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆగస్టు 6 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా జడ్జ్, జిల్లా కోర్టు కాంపౌండ్ నెల్లూరుకు పంపాలని ఆ ప్రకటనలో కోరారు. వివరాలకు జిల్లా కోర్టు వెబ్సైట్ **spsrnellore.dcourts.gov.in**లో పరిశీలించవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు.

# సమదుస్తుల కుట్టుకూలీ నగదు వితరణ



కొండాపురం ,మేజర్ న్యూస్ : మండలంలోని ఆదిమూర్తి పురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సమదుస్తులు కుట్టించేందుకు సోమవారం తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ చిమ్మిలి శ్రీనివాసులు రూ .12 వేలు నగదు వితరణ చేశారు. కుట్టిన సమదుస్తులను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుర్రం మాల్యాద్రి, అంగన్వాడీ కార్యకర్త తుమ్మల మహేశ్వరి, రావూరి రత్నం, తల్లిదండ్రులు పాల్గొన్నారు. నగదు వితరణ చేసిన తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ శ్రీనివాసులును ఉపాధ్యాయులు అభినందించారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం





## అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య

నెల్లూరు అర్బన్/క్రైమ్ (మేజర్ న్యూస్): జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిఆర్ జిఎస్) కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదు దారులతో అడిషనల్ ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 105 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఆమె తెలియజేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదు లపై త్వరితగతిన స్పందించి చట్ట ప్రకారం విచారణ జరిపి పరిష్కరించాలని పోలీస్ అధికారులను అడిషనల్ ఎస్పీ ఆదేశించారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమ లో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి కె. సిహెచ్ రామారావు, లీగల్ అడ్వైజర్ టీ. శ్రీనివాసులు రెడ్డి, డిటిసి సీఐ ఎం. నాగేశ్వరమ్మ, పిసిఆర్ సిఐ పి. భక్తవత్సల రెడ్డి,ఎస్బి–2 సీఐ శ్రీనివాసరెడ్డి, మరియు కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

### వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని...

- జలదంకి పరిధికి చెందినటువంటి వ్యక్తిని, బిట్రగుంటకి చెందిన చైతన్య కుమార్ అనే వ్యక్తి సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి 2,80,000 నగదు తీసుకొని సాఫ్ట్వేర్ జాబు ఇప్పించకుండా, నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు.
- ఉదయగిరి పరిధికి చెందిన మహిళను అదే ప్రాంతానికి చెందిన విష్ణువర్ధన్ అనే వ్యక్తి ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి, తన ఇంట్లో వాళ్ళు ఒప్పుకోవడం లేదని పెళ్లికి నిరాకరించాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు.
- నవాబ్ పేట పరిధికి చెందినటువంటి మహిళను గుంటూరు జిల్లా గురజాలకు చెందిన షేక్ జానీ బాష అనే వ్యక్తి నెల్లూరులోని ఓ బ్యాంకులో పనిచేస్తున్నట్లు, బ్యాంకు లోన్ ఇప్పిస్తానని ఇంటి కాగితాలు మరియు మూడు లక్షలు నగదు తీసుకొని లోను ఇప్పించకుండా, నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు.
- బుచ్చి పరిధికి చెందిన మహిళ యొక్క కుమారుడు మార్చి 2024 నుండి కనిపించడం లేదని, కేసు నమోదు చేశారని, విచారించి ఆచూకీ కనుగొని అప్పగించాలని కోరారు.
- నెల్లూరు టౌన్ పరిధికి చెందిన మహిళను, భర్త తన కుటుంబ సభ్యులు అధిక కట్నం కోసం, ఆడపిల్లలు జన్మించారని అవమానిస్తూ, అనుమానిస్తూ, వేధించి ఇంటి నుండి తరిమేసారని అదేవిధంగా అనంతసాగరం పరిధికి చెందిన మహిళను, భర్త అత్తమామలు కుటుంబ వివాదాలు పెట్టుకొని ఇంటి నుండి తరిమేసారని కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు.
- బాలాజీ నగర్ పరిధికి చెందిన 75 సంవత్సరాలు వృద్ధుని, తన రెండవ కుమారుడు నాగేశ్వరరావు మద్యం సేవించి చిత్రహింసలకు గురి చేస్తున్నాడని అదేవిధంగా కొడవలూరు పరిధికి చెందినటువంటి వృద్ధురాలిని తనకు ఇద్దరు కుమారులు ఉన్నట్లు, తన భర్త కాలుకి ఆపరేషన్ జరిగినట్లు, తనకి పక్షపాతం ఉన్నట్లు, తన ఇద్దరు కుమారులు వారి బాగోగులు చూసుకోవడం లేదని, కనీసం పూట గడవడం కూడా ఇబ్బందిగా ఉందని విచారించి న్యాయం చేయాలని కోరారు.

# నిత్యం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తి చంద్రబాబు



**అల్లూరు, మేజర్‌న్యూస్ :** నిత్యం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేసే వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం కావలి నియోజకవర్గం లోని అల్లూరు మండలం ఇందూపూరు, పురిణి గ్రామాల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తో కలిసి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఇందూపూరు గ్రామంలో రూ.25.90 లక్షల నిధులతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్లు, రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. అలాగే పురిణి గ్రామంలో రూ.14.50 లక్షలతో నిర్మించినఅంతర్గత సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ తల్లికి వందనం, పింఛన్లు వంటి పథకాల అమలుపై ప్రజలను అడిగి వారి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కావలి నియోజకవర్గం నుండి ముఖ్యంగా అల్లూరు మండలంతో అనుబంధంగా లోక్ సభలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభలో బీద మస్తాన్ రావు, శాసనసభలో ఎమ్మెల్యే గా తాను, శాసనమండలిలో బీద రవిచంద్ర ఉన్నారని, అందరం కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోనడుపుతామని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమస్య ఉన్నా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్సీ రవిచంద్ర మాట్లాడుతూ ఎమ్మెల్యేతో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే తొలి అడుగు కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు దొడ్డ వెంకట సుబ్బా రెడ్డి, అల్లూరు మండల టీడీపీ అధ్య క్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, ప్రధా న కార్యదర్శి అంబటి రాజేంద్ర, నాయకులు రేబాల శంకర్ రెడ్డి, బీద గిరిధర్, పలగాటి శ్రీని వాసులురెడ్డి, దేవిరెడ్డి దశరథరామిరెడ్డి, హరి కృష్ణ, సామంతుల కిరణ్ రెడ్డి, ఇందూపూరు గ్రామ సర్పంచ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, బూత్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్ ఛార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట సామాజిక సేవ అవార్డు అందుకున్న శాఖవరపు వేణుగోపాల్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** స్థానిక మద్రాస్ బస్టాండ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సమావేశ మందిరంలో దయాడాట్ ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా దయాడాట్ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు హుస్సేన్ బాషా కిర్మియాని ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) నెల్లూరు జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్‌కు విక్రమ సింహపురి వైస్ ఛాన్సలర్ అల్లం శ్రీనివాసరావు, నెల్లూరు నగర కమిషనర్ వైఓ నందన్, నారాయణ మెడికల్ గ్రూప్స్ ఏజీఎం చౌకచర్ల భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా విశిష్ట సామాజిక సేవ అవార్డు-2025ను అందుకున్నారు. ఈ సందర్భంగా దయాడాట్ పౌండర్ హుస్సేన్ భాషా కిర్మాని మాట్లాడుతూ.. ప్రాథమిక వైద్య సేవలకే పరిమితం కాకుండా, పిఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా నెల్లూరు జిల్లాలో అనేక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమయ్యే కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలకు నాయకత్వం వహించడంలో ఆయన మార్గదర్శకంగా ఉన్నారని, ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మకమైన గుర్తింపులతో అనేక పురస్కారాలు, అవార్డులతో సత్కరించబడిన ఆయన, నిస్వార్థంతో వైద్య, సామాజిక సేవ రంగాలలో అనేక మందికి స్ఫూర్తినిస్తున్నారని గమనించి ఆయనకు మాసంస్థ ప్రథమ వార్షికోత్సవంలో విశిష్ట సామాజిక సేవ అవార్డు-2025 అందజేస్తున్నామని తెలియజేశారు. అవార్డును స్వీకరించిన శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ అవార్డు ఒక బాధ్యతగా గుర్తిస్తూ మా అసోసియేషన్ ద్వారా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సౌజన్య, రెడ్ క్రాస్ చైర్మన్ వాకాటి విజయ్ కుమార్, అమరావతి కృష్ణారెడ్డి, సునీల్ కుమార్, దయాడాట్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జన్మనిచ్చిన తల్లిదండ్రులను జీవితాంతం మరువద్దు

## న్యాయమూర్తి వాణి



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** జన్మనిచ్చిన తల్లిదండ్రులు కనిపించే దైవాలని వారిని ఎన్నటికీ మరచిపోరాదని వారికి సేవ చేస్తూ జీవితాంతం గడపాలని లోక్ అదాలత్ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వాణి పేర్కొన్నారు. స్థానిక నెల్లూరు రూరల్ మండలం బుజ బుజ నెల్లూరు ఎస్టీ కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సు సోమవారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడారు. రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జిల్లా జడ్జి జి శ్రీనివాస్ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే వాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అక్కడ గిరిజనులను ఉద్దేశించి లోక్ అదాలత్ న్యాయమూర్తి మాట్లాడారు. తల్లిదండ్రులను మరవద్దు, ఎప్పటికీ మరవద్దు అని ముద్రించిన కరపత్రాలను కూడా ఈ సందర్భముగా న్యాయమూర్తి ఆవిష్కరించారు. తల్లిదండ్రుల ప్రేమ అమృతము కన్నా తీయనైనదని ఆమె అన్నారు. అమ్మ ప్రేమ భూమి కన్న ఓర్పు గలది గలది సహనం కలదని, అలాగే తండ్రి ప్రేమ ఆకాశమంత అన్నారు. మీ తల్లిదండ్రుల కళ్ళల్లో కన్నీరు కనపడకుండా ప్రేమగా చూసుకోవాలని న్యాయమూర్తి అన్నారు. ప్రస్తు త పాశ్చాత సంస్కృతిలో కన్నతల్లిని, ఉన్న ఊరును చాలామంది మర్చిపోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపకుండా ప్రేమగా చూసుకోవాలని లోక్‌అదాలత్ న్యాయమూర్తి అన్నారు. న్యాయపరమైన సమస్యలు ఏమైనా ఉంటే జిల్లా కోర్టు ఆవరణలోని లోక్ అదాలత్ కార్యా లయంలో సంప్రదించిన పక్షంలో వారికి తగు న్యాయం చేస్తామని ఆమె తెలిపారు. జిల్లా జైలు సోషల్ ఇంక్యుబేషన్ కమిటీ సభ్యుడు మాలకొండ రెడ్డి తల్లిదండ్రుల గొప్పతనాన్ని సంబంధించి కరపత్రాలు ముద్రించి వాటిని న్యాయమూర్తిచేత ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమానికి ఎస్టీ కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




సూర్య

**విలేకర్లు కావలెను**

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9000483583**


# వైద్యశాలలో తీరిన తాగునీటి కష్టాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో మరమ్మత్తులకు గురైన మోటార్ స్థానంలో సోమవారం నూతన మోటార్ ఏర్పాటు చేసి రోగులు, సిబ్బంది తాగునీటి కష్టాలు తీర్చారు. వైద్యశాల డీడీవో ప్రశాంత్ సమస్యను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన టీడీపీ నాయకుడు తుమ్మల కిరణ్‌ను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో ఆయన రూ.30 వేలు వెచ్చించి నూతన మోటార్ను కొనుగోలు చేసి ఏర్పాటు చేసి వైద్యశాలలో తాగునీటి సమస్య తీర్చారు. దీంతో రోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా నారాయణరెడ్డి



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** న్యాయ శాఖ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడిగా పీవీ నారాయణరెడ్డి ఎంపిక అయ్యారు. కార్యదర్శిగా వెంకట సునీల్ కుమార్, కోశాధికారిగా షఫీ, గౌరవ అధ్యక్షులుగా శివయ్య ఎంపికయ్యారు. నూతనంగా ఎంపికైన కార్యవర్గం వర్గం తదితర సభ్యులు జిల్లా జడ్జి శ్రీనివాస్‌ను సోమవారం కలిసి తమ సమస్యలను ఆయనకు వివరించారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.



## కలెక్టర్ ఆదేశాలతో విధుల్లో జాయిన్ అయిన తోపుగుంట విఆర్ఓ

**కలువాయి ( మేజర్ న్యూస్):** మండలంలోని తోపుగుంట సచివాలయం వీఆర్వో గా సోమవారం వంశీ ప్రదీప్ జాయిన్ అయ్యారు. వంశీ ప్రదీప్ బదిలీ ఉత్తర్వులను తాసిల్దార్ శ్యాంసుందర్ తొలుత బేఖాతారు చేశారు.ప్రత్యేక గ్రీవెన్స్ లో సైతం వీఆర్వో వంశీ ప్రదీప్ అర్జీ ఇచ్చాడు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆనంద్ తాసిల్దార్ కు కాల్ చేసి వెంటనే తోపు గుంట విఆర్ఓ ను విధుల్లోకి తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల తో వెంటనే తోపుగుంటలో ప్రస్తుతం పని చేస్తున్న వి ఆర్ ఓ ను రిలీవ్ చేసి వంశీ ప్రదీప్ ను వీఆర్వోగా తాసిల్దార్ జాయిన్ చేసుకున్నారు.

## గ్రీవెన్స్ డే కి రెండు అర్జీలు



**కలువాయి ( మేజర్ న్యూస్):** సోమవారం రోజు మండల తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కి రెండు పట్టాదారు పాస్ పుస్త కాలు కొరకు అర్జీలు వచ్చినట్లు, తాసిల్దార్ శ్యాంసుందర్ రాజా తెలిపారు. వచ్చిన అర్జీలను పరిశీలించి పాస్ పుస్తకాలు మంజూరు చేస్తామని తెలియజేశారు.

## కృష్ణపట్నంలో సుపరి పాలనలో తొలి అడుగు... ఇంటింటికి తెలుగుదేశం.



**ముత్తుకూరు, (మేజర్ న్యూస్)** కృష్ణపట్నం గ్రామపంచాయతీలో సోమవారం తెలుగు దేశం పార్టీ నాయకులు సుపరి పాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఘనంగా చేశారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమాన్ని స్థానిక అధికార పార్టీ నాయకులు రాగాల శివకృష్ణ , మామిడాల శ్రీనివాసులు సంయుక్తంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన కరపత్రాలను నాయకులు ఇంటింటికి పంచిపెట్టారు. అనంతరం మాట్లాడారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి సహకారంతో కార్యక్రమాన్ని చేసామని అన్నారు. గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలియజేశారు. కార్యక్రమానికి గ్రామస్తుల నుండి విశేషమైన స్పందన లభించింది. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో శాశ్వత ఉద్యోగాలు ఇవ్వండి.

### పరిశ్రమల యాజమాన్యాలను డిమాండ్ చేసిన మాజీ ఎంపీ చింతామోహన్.




**ముత్తుకూరు, (మేజర్ న్యూస్) :** పరిశ్రమల్లో స్థానికులకు ఎస్సీ ఎస్టీ ఓబీసీ వర్గాలకు శాశ్వత ఉద్యోగాలు ఇవ్వాలని కేంద్ర మాజీ మంత్రి, జాతీయ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామణి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ముత్తుకూరు బస్టాండ్ సెంటర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమల కాలుష్యం పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రెండు అంశాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు కాలుష్యాన్ని నిర్మూలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికులపై అసత్య ప్రచారాలు మానాలి




**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్ :** మునిసిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె పోరాటంలో 14వ రోజులో భాగంగా సోమవారం ఉదయం బోసు బొమ్మ ఏబీఎం కాంపౌండ్ వద్ద నుండి పప్పుల వీధి సెంటర్ వరకు భారీ నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నెల్లూరు నగర గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె పై కార్పొరేషన్ అధికారులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. కార్మికులు జీతాల పెంపు కోసం, గొంతెమ్మ కోర్కెల కోసం సమ్మె చేయడం లేదని తెలిపారు. ఒకే ఒక్క డిమాండ్తో నెల్లూరు నగరంలో సమ్మె కొనసాగుతున్నదని తెలిపారు. అనేక సంవత్సరాల నుండి చాలీచాలని జీతాలతో ఎప్పటికైనా రెగ్యులర్ అవుతాము అనే ఒక చిన్న ఆశతో కార్పొరేషన్ లో కార్మికుల పనిచేస్తున్నారని అన్నారు. అనేక సంవత్సరాల నుండి నెల్లూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికులను కాంట్రాక్టర్ కింద బానిసలుగా చేసేందుకు టెండర్లు పిలిచి పనులు కాంట్రాక్టర్లకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ పోరాటం జరుగుతుందని తెలిపారు. కాంట్రాక్టర్లు పనులు తీసుకోవడం వల్ల కేవలం కార్మికులకే కాకుండా ప్రజలందరికీ భవిష్యత్తులో యూజర్ చార్జీల పేరుతో అనేక ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. కార్మికుల చేస్తున్న పోరాటానికి ప్రజలందరూ తమ సంపూర్ణ మద్దతుని అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు, రూరల్ కార్యదర్శి కే పెంచల నరసయ్య నాయకులు కొండా ప్రసాద్,సీఐటీయూ నగర నాయకులు పి సూర్యనారాయణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉదయగిరి జిల్లా ఏర్పాటుకు చేయూత నివ్వండి

### కావలి శాసన సభ్యులు లును కలసిన ఉద్యమ నేతలు.



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉపసంఘం కొత్తగా జిల్లాల పునర్విభజన చేపట్టిన సందర్భంగా ఉదయగిరి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణా రెడ్డిని ఉదయగిరి జిల్లా ఉద్యమనేతలు కోరారు. సోమవారం కావలి లోని ఆయన క్యాంపు కార్యాలయంలోజిల్లా ఉద్యమ అధ్యక్షులు కె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. నెల్లూరు ప్రకాశం,కడప జిల్లాల్లోని వెనబడిన 21 మెట్ట మండలాలను కలిపి ఉదయగిరి జిల్లాగా చేయాలని వారు కోరారు. దశాబ్దాలుగా ఎదురుచూసిన సోమశిల హై లెవెల్ కాలువ ద్వారా గానీ, వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా గానీ సాగుజలాలు పారలేదన్నారు.త్రాగు, సాగు నీరు లేక మెట్టప్రాంత ప్రజలు దశాబ్దాలుగా ఇక్కట్ల పాలౌతున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. విద్య , వైద్య , రవాణా తదితర సౌకర్యాలు లేక ఈ ప్రాంతప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెనుకబడిన ప్రాంతాన్ని జిల్లాచేయడం ద్వారా శీఘ్ర అభివృద్ధి సాధ్యపడుతుందని వారు కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యమ నాయకులు మురళి, రషీద్, నాని తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీలలో శానిటరీ కార్మికుల ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి

# కార్మికులను పర్మినెంట్ చేయాలి




**కావలి మేజర్ న్యూస్:** ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ టి యు సి సి అనుబంధ నేతాజీ మున్సిపల్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా సోమవారం కావలి మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగిన కార్యక్రమానికి టియుసిసి కేంద్ర కమిటీ సభ్యులు టి రామచంద్రయ్య ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం టి యు సి సి ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి.సుందర్రావు మాట్లాడుతూ, 1920 నాటి కార్మిక చట్టాలను కూడా నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీణం చేస్తున్నాయని ఉద్యోగ భద్రత లేకుండా పనిగంటలు కనీస వేతనాలు వేతన ఒప్పందాలు జరిగిన దాఖలాలు ఎక్కడ కనిపించడం లేదని ప్రభుత్వాలు బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నట్లు అదే బాటలో అధికారులు కూడా నడుస్తున్నారని తెలిపారు. కావలి మున్సిపాలిటీలో 400 మంది శానిటరీ వర్కర్స్ ఉండగా దానిలో 40 మంది మాత్రమే పర్మినెంట్ వారు కాగా మిగిలిన వారందరూ ఔట్సోర్సింగ్ తోనే పని భద్రత లేకుండా విధులు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఔట్సోర్సింగ్ కార్మికుల కు పర్మినెంట్ ఉద్యోగులుగా తీసుకోవాలని ఈ విషయంపై టియుసిసి రాష్ట్రవ్యాప్తంగా కార్యచరణ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశం నరసింహారావు మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన అంతర్జాతీయ, జాతీయ, గుర్తింపు పొందిన కార్మిక సంఘం టియుసిసి కార్మికుల సమస్యల పరిష్కార కి కృషి చేస్తుందని ఎంతవరకైనా పోరాడుతుందని తెలిపారు. కావలి మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు రాజకీయ ఒత్తిడితో ఔట్సోర్సింగ్ కార్మికులకు భద్రత లేకుండా పోయిందని వ్యవస్థాపక అధ్యక్షులు ఏసు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ధరావత్ రవి, శెట్టిపల్లి ఆదిలక్ష్మి, ఎస్ ఎలమందయ్య, కావలి కొండమ్మ, కావలి ఆదిశేషయ్య, శెట్టిపల్లి హైమావతి, శెట్టిపల్లి కొండయ్య, కోటేశ్వరమ్మ తో పాటు పలువురు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రవేట్ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది ఒక వ్యక్తి మృతి



**కావలి మేజర్ న్యూస్:** కావలి మండలం ముసునూరు గ్రామ%శీ% అరుంధతి వాడకు చెందిన పోతిపోక రవి, తండ్రి వెంకయ్య మాదిగ కులానికి చెందిన రవి బీటెక్ చదివి ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నారు. ఆదివారం రాత్రి సుమారు 12 గంటల సమయంలో రవి వారి అక్క బుజ్జమ్మ తనకు వాంతులు అనారోగ్యంతో ఉన్నట్లు వారికి టాబ్లెట్లు, టెంకాయలు తెమ్మని చెప్పగా మృతుడు రవి మోటార్ సైకిల్ పై గౌరవం గ్రామ పోతుండగా మార్గం మధ్యలో చెంచు గానిపాలెం క్రాస్ రోడ్డు వద్ద NL 01 B 7333 అను నంబర్ గల ప్రైవేట్ వాహనం ఢీకొనడంతో మృతుడైన రవి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతిని భార్య స్వాతి కావలి రూరల్ పోలీసులకి ఫిర్యాదు చేయడంతో కావలి రూరల్ ఎస్సై తిరుమలరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు డ్రైవర్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.